17-09-2020 ఉదయము : మురళి ఓంశాంతి "బాప్‌దాదా" మధువనము

" మధురమైన పిల్లలూ - మీరు ఈ పురుషోత్తమ సంగమ యుగములోనే ఉత్తమోత్తమ పురుషులుగా అవ్వాలి. అందరికంటే ఉత్తమ పురుషులు ఈ లక్ష్మీనారాయణులు "

ప్రశ్న :- పిల్లలైన మీరు తండ్రి జత జతలో ఏ గుప్త కార్యము చేస్తున్నారు ?

జవాబు :- ఆది సనాతన దేవీదేవతా ధర్మస్థాపన, దైవీ రాజ్య స్థాపన - మీరు తండ్రితో కలిసి గుప్తముగా ఈ పని చేస్తున్నారు. తండ్రి తోట యజమాని. వారు వచ్చి ముళ్ళ అడవిని పుష్పాల తోటగా తయారు చేస్తున్నారు. ఆ తోటలో భయంకరమైన దుఃఖమునిచ్చే వస్తువు లేవీ ఉండవు.

పాట :- చివరికి ఆ రోజు నేటికి వచ్చేసింది.... (ఆఖిర్ వహ్ దిన్ ఆయా ఆజ్....)

ఓంశాంతి. ఆత్మల తండ్రి కూర్చొని ఆత్మిక పిల్లలకు అర్థం చేయిస్తున్నారు. శరీరము ద్వారానే అర్థం చేయిస్తారు. ఆత్మ శరీరము లేకుంటే ఏ పనీ చేయలేదు. ఆత్మల తండ్రికి కూడా ఒకే పర్యాయము పురుషోత్తమ సంగమ యుగములో శరీరము తీసుకోవాల్సి వస్తుంది. దీనిని సంగమ యుగమనే కాక పురుషోత్తమ యుగమని కూడా అంటారు. ఎందుకంటే ఈ సంగమ యుగము తర్వాత మళ్ళీ సత్యయుగము వస్తుంది. సత్యయుగమును కూడా పురుషోత్తమ యుగమని అంటారు. తండ్రి వచ్చి పురుషోత్తమ యుగమునే స్థాపన చేస్తారు. సంగమములో వస్తారు కనుక అది కూడా తప్పకుండా పురుషోత్తమ యుగమే. ఇక్కడే పిల్లలను పురుషోత్తములుగా చేస్తారు. ఆ తర్వాత పురుషోత్తములైన మీరు నూతన ప్రపంచంలో ఉంటారు. పురుషోత్తములనగాఉత్తమోత్తమ పురుషులు(ఆత్మలు) ఈ రాధా-కృష్ణులు లేక లక్ష్మీనారాయణులు. ఈ జ్ఞానము కూడా మీకు తెలుసు. వీరు స్వర్గానికి యజమానులని ఇతర ధర్మాల వారు కూడా అంగీకరిస్తారు. భారతదేశానికి చాలా గొప్ప మహిమ ఉంది కాని స్వయం భారతీయులకు కూడా ఈ విషయం తెలియదు. భారతదేశములోనే ఫలానావారు స్వర్గస్థులయ్యారని అంటారు. కాని స్వర్గమంటే ఏమిటో తెలియదు. స్వర్గానికి వెళ్ళారు అనగా ఇంతవరకు నరకంలో ఉన్నారని వారే ఋజువు చేసి చెప్తారు. తండ్రి స్థాపన చేసినప్పుడు స్వర్గముంటుంది. నూతన ప్రపంచాన్ని స్వర్గమని అంటారు. కావున రెండు వస్తువులు కదా - స్వర్గము, నరకము. మనుష్యులు స్వర్గానికి లక్షల సంవత్సరాలని చెప్తారు. స్వర్గము ఉన్నది నిన్ననే అని, అందులో వీరి రాజ్యముండేదని మళ్ళీ వీరు తండ్రి నుండి వారసత్వం తీసుకుంటారని పిల్లలైన మీకు తెలుసు.

తండ్రి అంటున్నారు - మధురమైన, ప్రియమైన పిల్లలారా, మీ ఆత్మ పతితంగా ఉంది.

అందువలన మీరు నరకములోనే ఉన్నారు. ఇప్పుడు కలియుగము ఇంకా 40 వేల సంవత్సరాలుందని అంటారు. అందువలన తప్పకుండా కలియుగవాసులనే అంటారు కదా. ప్రపంచము పాతదైపోయింది కదా. మనుష్యులు పాపం గాఢాంధకారములో ఉన్నారు. చివర్లో అగ్ని అంటుకున్నప్పుడు ఇవన్నీ సమాప్తమైపోతాయి. నెంబరువారు పురుషార్థానుసారము మీది ప్రీతి బుద్ధి. ఎంత ప్రీతి బుద్ధి కలిగి ఉంటారో అంత ఉన్నత పదవి పొందుతారు. ఉదయమే లేచి చాలా ప్రీతిగా స్మృతి చేయాలి. ప్రేమబాష్పాలు కూడా వస్తాయి. ఎందుకంటే చాలా సమయం తర్వాత తండ్రి వచ్చి కలిశారు. బాబా మీరు వచ్చి మమ్ములను దుఃఖము నుండి విడిపిస్తారు. మేము విషయ సాగరంలో మునకలేస్తూ, ఎంతో దుఃఖపడుతూ వచ్చాము. ఇప్పుడిది రౌరవ నరకము. ఇప్పుడు బాబా మొత్తం చక్ర రహస్యమంతా తెలిపించారు. మూలవతనమంటే ఏమిటో కూడా తెలిపించారు. మొదట మీకు ఏమీ తెలిసేది కాదు. దీనిని ముళ్ళ అడవి అని అంటారు. స్వర్గాన్ని అల్లాతోట, పుష్పాల తోట అని అంటారు. తండ్రిని తోట యజమాని అని కూడా అంటారు కదా. మిమ్ములను పుష్పాల నుండి మళ్ళీ ముళ్ళుగా చేసేదెవరు? రావణుడు. భారతదేశము పుష్పాలతోటగా ఉండేదని, ఇప్పుడిది అడవి అని పిల్లలైన మీకు తెలుసు. అందులో అడవి జంతువులు, తేళ్ళు మొదలైనవి ఉంటాయి. సత్యయుగములో క్రూర మృగాలు మొదలైనవేవీ ఉండవు.




శాస్త్రాలలో చాలా విషయాలు వ్రాసేశారు. కృష్ణుని సర్పము కాటేస్తే ఇలా జరిగిందని వ్రాసేశారు. కృష్ణుని ద్వాపర యుగములోకి తీసుకెళ్ళారు. భక్తి పూర్తిగా వేరని, జ్ఞాన సాగరులు ఒక్క తండ్రి మాత్రమే అని తండ్రి అర్థం చేయించారు. అంతేగాని బ్రహ్మా, విష్ణు, శంకరులు జ్ఞానసాగరులు కాదు. పతిత పావనుడని ఒక్క జ్ఞాన సాగరుని మాత్రమే

అంటారు. జ్ఞానము ద్వారానే మనుష్యులకు సద్గతి లభిస్తుంది. సద్గతి స్థానాలు రెండు - ముక్తిధామము, జీవన్ముక్తిధామము. ఇప్పుడు ఈ రాజధాని స్థాపన అవుతూ ఉందని అయితే గుప్తంగా జరుగుతూ ఉందని పిల్లలైన మీకు తెలుసు. ఆ తండ్రే వచ్చి ఆదిసనాతన దేవీదేవతా ధర్మాన్ని స్థాపన చేస్తారు. అప్పుడందరూ తమ తమ మానవ శరీరాలలోకి వస్తారు. తండ్రికి తమ స్వంత శరీరము లేదు. కనుక వారిని నిరాకార గాడ్‌ఫాదర్ అని అంటారు. మిగిలిన వారంతా సాకారులు. వీరిని నిరాకార ఆత్మల నిరాకార తండ్రి అని అంటారు. ఆత్మలైన మీరు కూడా అక్కడే ఉంటారు, తండ్రి కూడా అక్కడే ఉంటారు, కాని గుప్తము. ఆ తండ్రే వచ్చి ఆది సనాతనదేవీ దేవతా ధర్మాన్ని స్థాపనచేస్తారు.మూలవతనంలో ఎలాంటి దుఃఖమూ ఉండదు. తండ్రి అంటున్నారు- మీ కళ్యాణం 'మన్మనాభవ' అను ఒకే ఒక మాటలో జరుగుతుంది అనగా తండ్రిని స్మృతి చేయండి. తండ్రికి సంతానమైతే చాలు. పిల్లలకు వారసత్వం లభిస్తుందని అర్థమౌతుంది. అల్ఫ్‌ను స్మృతి చేస్తే నూతన సత్యయుగ వారసత్వం తప్పకుండా లభిస్తుంది. ఈ పతితత ప్రపంచము తప్పకుండా వినాశనమయ్యే తీరాలి. అమరపురికి వెళ్ళే తీరాలి. అమరనాథుడైన శివుడు పార్వతులైన మీకు అమర కథను వినిపిస్తున్నారు. పుణ్యతీర్థ స్థానాలకు ఎంతో మంది మనుష్యులు వెళ్తారు. అమరనాథ్‌కు ఎంతమంది వెళ్తున్నారు! అక్కడ ఏమీ లేదు. అంతా మోసమే. సత్యము గురి గింజంత కూడా లేదు. అసత్య శరీరము, అసత్య మాయ....... అని కూడా అంటారు. దీనికి కూడా అర్థము తెలియాలి. ఇక్కడ ఉండేవన్నీ అసత్యాలే. ఇది కూడా జ్ఞానమే. అంతేగాని గ్లాసును గ్లాసు అని చెప్పడం అసత్యమేమీ కాదు. తండ్రి విషయంలో మనుష్యులు చెప్పేదంతా అసత్యము. సత్యము చెప్పేవారు ఒక్క తండ్రి మాత్రమే. ఇప్పుడు బాబా వచ్చి సత్య-సత్యమైన సత్యనారాయణ కథను వినిపిస్తున్నారని మీకు తెలుసు. నకిలీ వజ్రాలు, నకిలీ ముత్యాలు కూడా వచ్చాయి. ఈ కాలములో అసత్యానికి(నకిలీకి) చాలా షో (ఆడంబరం) ఉంది. సత్యమైన వాటికంటే నకిలీ వాటి ప్రకాశము ఎక్కువగా ఉంటుంది. ఈ నకిలీ రాళ్ళు పూర్వము ఉండేవి కావు. తర్వాత విదేశాల నుండి వచ్చాయి. నకిలీ వాటిని సత్యమైన వాటితో కలిపేస్తారు, కనుగొనలేము. కనుక్కునేందుకు కూడా వస్తువులు వచ్చాయి. కొద్దిగా కూడా గుర్తుపట్టలేనంతగా నకిలీ ముత్యాలు కూడా వచ్చాయి. ఇప్పుడు పిల్లలైన మీకు ఏ సంశయమూ లేదు.సంశయముండేవారు రానే రారు. ప్రదర్శనీకి అనేక మంది వస్తారు. తండ్రి అంటున్నారు - ఇప్పుడు పెద్ద పెద్ద దుకాణాలు తెరవండి, మీదొక్కటే సత్యమైన దుకాణము. మీరు సత్యమైన దుకాణాన్ని తెరుస్తారు. గొప్ప-గొప్ప సన్యాసులకు పెద్ద-పెద్ద దుకాణాలు ఉంటాయి. అక్కడకు గొప్ప-గొప్పవారు వెళ్తారు. మీరు కూడా పెద్ద పెద్ద సెంటర్లు తెరవండి. భక్తిమార్గపు సామగ్రి పూర్తి వేరుగా ఉంటుంది. అంతేగాని భక్తి ప్రారంభం నుండే కొనసాగుతూ వచ్చిందని కాదు. జ్ఞానము ద్వారా సద్గతి అనగా పగలు

లభిస్తుంది. అక్కడ విశ్వానికి సంపూర్ణ నిర్వికారులైన యజమానులుండేవారు. ఈ లక్ష్మీనారాయణులు విశ్వానికి యజమానులుగా ఉండేవారని కూడా మనుష్యులకు తెలియదు. సూర్య వంశము, చంద్ర వంశాలు మాత్రమే ఉంటాయి. ఇక ఏ ఇతర ధర్మమూ ఉండదు. పిల్లలు పాట కూడా విన్నారు. చివరికి ఆ రోజు అనగా ఈ సంగమ యుగము వచ్చేసిందని మీకు తెలుసు. అందులో మనము మన అనంతమైన తండ్రిని కలుస్తాము. అనంతమైన వారసత్వం పొందేందుకు పురుషార్థము చేస్తాము.



సత్యయుగంలో ఆఖరికి ఆ రోజు వచ్చేసిందని అనము. వారు చాలా ధాన్యము పండుతుందని, ఇలా అవుతుందని,........... భావిస్తారు. వారు స్వర్గ స్థాపన చేస్తున్నామని అనుకుంటారు. విద్యార్థులది కొత్త రక్తమని, చాలా సహాయపడ్తారని తలచి వారి కొరకు ప్రభుత్వము చాలా ఖర్చు పెడ్తుంది, శ్రమ పడ్తుంది. కాని వాళ్ళే రాళ్ళతో మొదలైనవాటితో కొడ్తారు. గొడవ చేసేందుకు ముందు ఉండేది విద్యార్థులే. వారు చాలా తెలివిగలవారుగా ఉంటారు. యువ రక్తమని, కొత్త రక్తమని అంటారు. ఇప్పుడు కొత్త రక్తమనే మాటే లేదు. అది రక్త సంబంధం, ఇప్పుడు మీది ఆత్మిక సంబంధం. బాబా, నేను రెండుమాసాలబిడ్డనని

అంటారు కదా. చాలామంది ఆత్మిక పుట్టిన రోజును జరుపుకుంటారు. ఈశ్వరీయ జన్మ దినాన్ని మాత్రమే జరుపుకోవాలి. ఆ భౌతిక పుట్టిన రోజును క్యాన్సల్ చేయాలి.మనము బ్రాహ్మణులకు మాత్రమే తినిపిస్తాము. ఈశ్వరీయ పుట్టిన రోజును మాత్రమే జరుపుకోవాలి కదా. అది ఆసురీ జన్మ, ఇది ఈశ్వరీయ జన్మ. రెండిటికి రాత్రింబవళ్ళకున్నంత తేడా ఉంది. కాని నిశ్చయముంటే తెలుస్తుంది. అంతేకాని ఈశ్వరీయ పుట్టిన రోజు జరుపుకొని మళ్ళీ ఆసురీ జన్మలో పడరాదు. ఈశ్వరీయ పుట్టిన రోజు జరుపుకుంటూ జరుపుకుంటూ అదృశ్యమవ్వడం కూడా జరుగుతుంది. ఈ రోజులలో మ్యారేజి డే(పెళ్లి రోజు)ను కూడా జరుపుకుంటారు. వివాహాన్ని మంచి శుభ కార్యమని భావిస్తారు. నరకములోకి వెళ్లే రోజును కూడా జరుపుకుంటారు. ఆశ్చర్యం కదా! తండ్రి కూర్చొని ఈ విషయాలన్నీ అర్థం చేయిస్తున్నారు. ఇప్పుడు మీరు ఈశ్వరీయ పుట్టిన రోజును బ్రాహ్మణుల జతలోనే జరుపుకోవాలి. మనము శివబాబా పిల్లలము, మనము పుట్టిన రోజును జరుపుకుంటే శివబాబా స్మృతే ఉంటుంది. ఏ పిల్లలైతే నిశ్చయ బుద్ధి కలిగి ఉంటారో వారు ఈశ్వరీయ జన్మ దినాన్ని జరుపుకోవాలి. పక్కా నిశ్చయ బుద్ధి కలిగి ఉంటే ఆసురీ పుట్టినరోజును మర్చిపోవాలని కూడా బాబా సలహానిస్తారు. మనము బాబా పిల్లలుగా అయ్యాము. అంతే చాలు. ఇక మనకు ఇతరులెవ్వరూ లేరు. అలా ఉంటే అంతమతి సో గతి అయిపోతుంది. బాబా స్మృతిలో మరణిస్తే తర్వాత జన్మ కూడా ఇలాంటిదే లభిస్తుంది. లేకుంటే అంతిమ సమయంలో స్త్రీ(భార్య)ని స్మృతి చేస్తే......... ఈ వాక్యము కూడా సిక్కుల మత గ్రంథములో ఉంది. అంతిమ సమయంలో గంగా నది తీరములో శరీరము వదలాలని అంటారు. ఇవన్నీ భక్తిమార్గములోని విషయాలు. మీకు తండ్రి చెప్తున్నారు - శరీరం వదిలినా స్వదర్శన చక్రధారులుగా ఉండాలి. బుద్ధిలో తండ్రి మరియు చక్రము గుర్తుండాలి. ఎవరైతే పురుషార్థము తప్పకుండా చేస్తూ ఉంటారో వారికిఅంతిమ సమయంలో స్మృతితప్పకుండా ఉంటుంది. స్వయాన్ని ఆత్మగా భావించి తండ్రిని స్మృతి చేయండి. ఎందుకంటే పిల్లలైన మీరు ఇప్పుడు అశరీరులుగా అయి మళ్ళీ  తిరిగి వెళ్ళాలి. ఇక్కడ పాత్ర చేస్తూ చేస్తూ సతోప్రధానము నుండి తమోప్రధానంగా అయ్యారు. ఇప్పుడు మళ్లీ సతోప్రధానంగా అవ్వాలి. ఇప్పుడు ఆత్మ అపవిత్రంగా ఉంది కనుక పవిత్ర శరీరము ఎలా లభిస్తుంది. బాబా చాలా ఉదాహరణాలు తెలిపించారు. ఎందుకంటే బాబా వజ్రాల వ్యాపారి కదా. ఆభరణములో మురికి చేరదు, బంగారులో కలుస్తుంది. 24 క్యారెట్ల నుండి 22 క్యారెట్లు అవ్వాలంటే వెండిని లేక రాగిని కలుపుతారు. ఇప్పుడు స్వచ్ఛమైన బంగారు లేనే లేదు. అందరి నుండి తీసుకుంటూ ఉంటారు. ఈ రోజులలో నోట్లు కూడా ఎలా తయారు చేస్తున్నారో చూడండి. కాగితం కూడా లేదు. కల్ప-కల్పము ఇలాగే జరుగుతూ వచ్చిందని పిల్లలకు తెలుసు. పూర్తిగా చెక్ చేస్తారు. లాకర్‌లు మొదలైనవి తెలిపిస్తూ ఉంటారు. ఎవరి ఆస్తిని గురించి

అయినా  తెలుసుకోవాలంటే ప్రభుత్వము, వారి ఇల్లూ మొదలైనవన్నీ వెతుకుతారు కదా. కొంతమందిది మట్టిలో కలిసిపోతుంది...... అని గాయనం కూడా ఉంది. అగ్ని కూడా తీవ్రంగా తగులుకుంటుంది. ఇవన్నీ జరగాల్సిందే అని పిల్లలైన మీకు తెలుసు. అందువలన భవిష్యత్తు కొరకు మీ బ్యాగ్‌బ్యాగేజినంతటిని తయారు చేసుకుంటున్నారు. ఇది ఎవ్వరికీ తెలియదు. 21 జన్మల వారసత్వం మీకు మాత్రమే లభిస్తుంది. మీ ధనముతోనే భారతదేశాన్ని స్వర్గంగా చేస్తున్నారు. అందులో మీరే నివసిస్తారు.

పిల్లలైన మీరు మీ పురుషార్థము ద్వారా మీ రాజ్య తిలకాన్ని మీరే దిద్దుకుంటారు. పేదల పెన్నిధి అయిన బాబా స్వర్గానికి అధికారులుగా చేసేందుకు వచ్చారు. కాని తయారయ్యేది మీ చదువు ద్వారానే. కృప లేక ఆశీర్వాదాలతో కాదు. చదివించే ధర్మము టీచరుది. కృప అనే మాట లేదు. టీచరుకు ప్రభుత్వం నుండి జీతము లభిస్తుంది. అందువలన తప్పకుండా చదివిస్తారు. ఎంత గొప్ప ప్రతిఫలము లభిస్తుంది. పదమా పదమ్ పతులుగా అవుతారు. కృష్ణుని పాదాలలో పద్మము గుర్తు చూపిస్తారు. మీరు భవిష్యత్తులో పదమాపతులుగా అయ్యేందుకు ఇక్కడకు వచ్చారు. మీరు చాలా సంతోషంగా, ధనవంతులుగా, అమరులుగా అవుతారు. మృత్యువు పై విజయం పొందుతారు. ఈ విషయాలు మనుష్యులకు తెలియవు. మీ ఆయువు పూర్తవుతుంది, అమరులుగాఅవుతారు. వారు పాండవుల చిత్రాలను చాలా పెద్దవిగా తయారు చేశారు. పాండవులు అంత పొడవుగా ఉంటారని భావిస్తారు. నిజానికి ఇప్పుడు మీరే పాండవులు. రాత్రికి పగలుకు ఉన్నంత తేడా ఉంది. మనుష్యులు ఎవ్వరు కూడా చాలా పొడవుగా ఉండరు 6 అడుగులే ఉంటారు. భక్తిమార్గములో మొట్టమొదట శివబాబానే పూజిస్తారు. వారు శివలింగాన్ని పెద్దదిగా తయారు చేయరు. మొదట శివబాబాకు అవ్యభిచారి భక్తి జరుగుతుంది. తర్వాత దేవతా మూర్తులను తయారు చేస్తారు. చాలా పెద్ద పెద్ద చిత్రాలను తయారు చేస్తారు. తర్వాత పాండవుల పెద్ద పెద్ద చిత్రాలను తయారు చేస్తారు. ఈ చిత్రాలన్నీ పూజించేందుకు తయారు చేస్తారు. లక్ష్మీ పూజ 12 మాసాలకు ఒక్కసారి మాత్రమేచేస్తారు . జగదంబ పూజ ప్రతి రోజూ చేస్తారు. మీకు డబుల్ పూజ జరుగుతుందని కూడా బాబా తెలిపించారు. నాకు కేవలం ఆత్మకు లేక శివలింగానికి మాత్రమే పూజ చేస్తారు. మీకు సాలిగ్రామ రూపములోనే కాక దేవతల రూపములో కూడా పూజ జరుగుతుంది. రుద్ర యజ్ఞాన్ని రచిస్తే ఎన్నో సాలిగ్రామాలను తయారు చేస్తారు. కనుక గొప్పవారు ఎవరు? అందుకే బాబా పిల్లలకు నమస్కరిస్తారు. చాలా ఉన్నతపదవిని ప్రాప్తి చేయిస్తారు.

బాబా అతినిగూఢమైన విషయాలు వినిపిస్తారు. కనుక పిల్లలకు ఎంతో సంతోషముండాలి. మనలను భగవాన్ భగవతిగా చేసేందుకు భగవంతుడేచదివిస్తున్నారు.

ఎంత కృతజ్ఞత చూపించాలి. తండ్రి స్మృతిలో ఉన్నందున స్వప్నాలు కూడా మంచివే వస్తాయి. సాక్షాత్కారాలు కూడా జరుగుతాయి. మంచిది.

మధురాతి మధురమైన అపురూపమైన పిల్లలకు మాత - పిత, బాప్‌దాదాల ప్రియస్మృతులు మరియు గుడ్‌మార్నింగ్ ఆత్మిక పిల్లలకు ఆత్మిక తండ్రి నమస్తే.

ధారణ కొరకు ముఖ్య సారము:

1. మీ ఈశ్వరీయ ఆత్మిక పుట్టిన రోజును జరుపుకోవాలి. ఆత్మిక సంబంధముండాలి, రక్త సంబంధం కాదు. ఆసురీ భౌతిక పుట్టిన రోజును క్యాన్సల్ కూడా చేయాలి. అది మళ్లీ గుర్తు రాకూడదు.
2. ఇప్పుడు మీ బ్యాగ్ బ్యాగేజిని భవిష్యత్తు కొరకు తయారు చేసుకోవాలి. మీ ధనాన్ని భారత దేశాన్ని స్వర్గంగా చేసేందుకు ఉపయోగించాలి. మీ పురుషార్థము ద్వారా స్వయానికి రాజ్య తిలకమునిచ్చుకోవాలి.

వరదానము :- " " స్మృతి " అనే స్విచ్‌ను ఆన్ చేసి సెకండులో అశరీరి స్థితిని అనుభవం చేసే ప్రీత్ బుద్ధి భవ "

ఎక్కడైతే ప్రభువు పై ప్రీతి ఉందో అక్కడ అశరీరిగా అవ్వడం ఒక సెకండు ఆటకు సమానము. ఎలాగైతే స్విచ్ ఆన్ చేస్తూనే అంధకారము సమాప్తమవుతుందో అలా ప్రీతి బుద్ధి గలవారై స్మృతి స్విచ్‌ను ఆన్ చేస్తూనే దేహము మరియు దేహ ప్రపంచము యొక్క స్విచ్ ఆఫ్ అయిపోతుంది. ఇది ఒక సెకండు ఆటనే. నోటితో 'బాబా' అని అనడంలో(అనేందుకు) కూడా సమయం పడ్తుంది కాని స్మృతిలోకి తెచ్చుకునేందుకు సమయం పట్టదు. ఈ 'బాబా' అనే శబ్ధమే పాత ప్రపంచాన్ని మర్చిపోయే ఆత్మిక బాంబు.

స్లోగన్ :- " దేహ భావమనే మట్టి బరువు నుండి అతీతంగా ఉంటే డబల్‌లైట్ ఫరిస్తాలుగా అవుతారు. "

-: ఓంశాంతి :-